నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY , OCTOBER 18, 2023 | PEDDAPALLI | 3




సిరిసిల్ల: సభలో నినదిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

### ఇది చే(నే)తల ప్రభుత్వం

జిల్లాలో అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నది. ఎర్రటి ఎండల్లో ఏప్రిల్ నెలలో అప్పర్ మానేరు మత్తడి దుంకుతున్నదంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆరే. కాళేశ్వరం జలాలతో మల్లన్న సాగర్ నింపి, అక్కడి నుంచి కాలువల ద్వారా మన బీళ్లకు మళ్లుతున్నయంటే అది కేసీఆర్ ఘనతే. నెత్తురు పారిన ఈ నేలలో, నెర్రెలు బారిన ఈ నేలలో దశాబ్దాల తర్వాత ఈరోజు మొట్ట మొదటిసారి నీళ్లను చూస్తున్నం. కన్నీళ్లు కారిన ఈ నేలలో సాగునీరు ఒకవైపు, తాగునీరు ఒకవైపు పుష్కలంగా వస్తున్నాయి. ఒక సిరిశాలగా పేరుగాంచిన సిరిసిల్ల ఉమ్మడి పాలనలో మా నేతన్నల ఆత్మహత్యలతో ఉరిశాలగా మారింది. కానీ, ఎప్పుడైతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారో.. ఆనాడే సిరిసిల్ల నేతన్నల జీవితాలు మారినయ్. బతుకులు మారినయ్. ఇది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం. రాబోయే రోజుల్లో మా ఆడబిడ్డల ఆదరాభిమానాలతో, మా అన్నదమ్ముళ్ల ఆశీర్వాదాలతో తప్పకుండా గులాబీజెండా ఎగురవేస్తాం.

**- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్**

# మనమే గెలుస్తాం

.. 2లో

సిరిసిల్ల: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, విజయ సంకేతం చూపుతున్న సీఎం కేసీఆర్







**జయహో కేసీఆర్**

..మధ్యపేజీలో

మళ్లీ మనమే గెలుస్తున్నామని, మీ ఆశీర్వాదాలతో తప్పకుండా విజయం సాధిస్తామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు ఈ రోజు చల్లగా బతికేటట్లు చేసిన మంత్రి కేటీఆర్‌ను మరోసారి మంచి మెజార్టీతో దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు ఆగం జేసేవాళ్లు.. అబద్ధాలు చెప్పేవాళ్లు మీ ముందుకు వస్తున్నారని, వాళ్ల మాటలు విని మోసపోవద్దని సూచించారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా గోసపడే ప్రమాదమున్నదని హెచ్చరించారు. మంగళవారం సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, దాదాపు 20 నిమిషాలపాటు ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో కరువు పరిస్థితులు, నేతన్నల ఆత్మహత్యలను ప్రస్తావించారు. ఆనాడు ఎండిపోయిన ఎగుమానేరు, చుక్కనీరులేని మానేరును గుర్తు చేస్తూనే.. ప్రస్తుతం సజీవ జలధారగా మారడంపై సంతోషం వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ పాలనను ఎండగడుతూనే.. మళ్లీ కష్టాలు కొని తెచ్చుకుందామా..? అంటూ ప్రశ్నించారు. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. మంత్రి కేటీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మీ నాయకుడికి మంచి భవిష్యత్ ఉందంటూ ఆకాంక్షించారు. సిరిసిల్ల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. నాటికి నేటికీ ఎలా మారిందో ఒక్కసారి పోల్చి చూడాలని ప్రజలకు సూచించారు.

**- కరీంనగర్, అక్టోబర్17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- మీ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తాం
- నేను, ప్రభుత్వం మీ వెంట ఉన్నం
- సిరిసిల్ల అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- ఈ ప్రాంతంతో విడదీయలేని బంధం నాది
- సమైక్య పాలనలో ఎగువమానేరు దుమ్ములేచింది
- నేడు మానేరు సజీవ జలధారగా మారింది
- మండుటెండల్లో మత్తడి దుంకుతుంటే సంతోషంగా ఉన్నది
- ఆనాడు నేతన్నల ఆత్మహత్యలను చూసి చలించిపోయా
- ఈనాడు మీ దగ్గర మంచి నాయకుడున్నడు
- మీ మంత్రి కష్టపడి పనిచేస్తున్నడు
- కార్మికుల కన్నీళ్లు తుడిచేందుకే బతుకమ్మ చీరలు
- ఎన్నికల వేళ మళ్లీ మోసగాళ్లు వస్తున్నరు
- వాళ్ల మాటలు విని ఆగం కావద్దు
- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



గోదావరిఖని: పార్టీలో చేరుతున్న మైనార్టీ నేత వాజిద్ ఖాన్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## ప్రజారంజక మ్యానిఫెస్టో

- కేసీఆర్ పాలనలోనే కార్మికులకు న్యాయం
- కారుకు ఓటేసి సార్ రుణం తీర్చుకోవాలి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

.. 8లో

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో గుబులు



- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీలోకి ముస్లిం మైనార్టీ నాయకులు

.. 8లో

పెద్దపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన నాయకుడికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



మంథని: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

.. 8లో

## ఆరు స్కీంల కాంగ్రెస్సా.. 12 స్కీంల బీఆర్ఎస్సా

- ఏ పార్టీ కావాలో ప్రజలు తేల్చుకోండి
- కర్ణాటకలో చేయనోళ్లు..తెలంగాణలో ఏంజేస్తరు..
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్